ప్రజాశక్తి
శనివారం 18 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

# రూ.1377.53 కోట్లతో జిఎంసి బడ్జెట్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.1377.53 కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు గుంటూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. శుక్రవారం నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్, 2023-24కు సంబంధించిన అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌పై చర్చించారు. మేయర్ మాట్లాడుతూ 2022-23 సంవత్సర అంత్య నిల్వ 608.93 కోట్లను సవరించిన అంచనాలతో 2023-24 సంవత్సరానికి ప్రారంభ నిల్వగా ఉంటుందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయం రూ.768.59 కోట్లుగా, ఖర్చులు రూ.976.25 కోట్లు అని పేర్కొన్నారు. ప్రారంభ నిల్వ, ఆదాయం కలుపుకొని రూ.1377.53 కోట్లతో వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. త్వరలో జరిగే కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌ను ఆమోదం కోసం ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నగర కమిషనర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ విభాగాధిపతులు, స్టాండింగ్ కమిటి షేక్ ఫర్జానా, ఎన్.వెంకట రమణ, పి.సుబ్బారెడ్డి, బి.స్మితపద్మజ, షేక్ జుమ్మాబి, ఎం.రమ్య పాల్గొన్నారు.



రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న మేయర్, కార్పొరేటర్లు, నాయకులు

**జిఎంసి పాలక వర్గానికి రెండేళ్లు**

గుంటూరు నగరపాలక సంస్థకు పాలకవర్గం ఏర్పడి రెండేళ్లు గడిచిన సందర్భంగా శుక్రవారం వివిధ

2లో



గుంటూరు మిర్చియార్డులో ఆరబోసిని మిర్చిని గోతాలకు ఎత్తుతున్న కూలీలు

# అకాల వర్షంతో రైతు బెంబేలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో శుక్రవారం ఉదయం ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. తెల్లవారుజామున వర్షంతో పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. కోతలకు సిద్ధంగా ఉన్న శనగ, మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న పైర్లు తడిశాయి. ఎక్కువ సేపు వర్షం కురవకపోవడం వల్ల నష్టం పెద్దగా లేదని అధికారులు చెబుతున్నారు. చాలా

**నాదెండ్లలో అత్యధిక వర్షపాతం**

ప్రాంతాల్లో కోతకు సిద్ధంగా ఉన్న పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.

గుంటూరు మిర్చి యార్డులో ఉదయం 5 గంటల సమయంలో వివిధ

2లో



వినుకొండ ప్రాంతంలో మూడో కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి పంట



గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న ఉమా మహేశ్వరరావు



అఫ్లియేటెడ్ కాలేజీల విభాగంలో ప్రథమ బహుమతిని అందుకుంటున్న చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కాలేజీ విద్యార్థులు

## గెలిచినా ఓడినా మీ ఆలోచన మీదే

- డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసమూర్తి
- ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ముగిసిన అకడమిక్ ఎగ్జిబిషన్
- విజేతలకు బహుమతులు ప్రదానం

2లో

# హామీలను అమలు చేయండి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు
- గుంటూరు, పల్నాడు కల్టెరేట్‌ల వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నాలు, అధికారులకు వినతి

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా చంద్రబాబునాయుడు మాదిరిగానే మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను మోసం చేశారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై చర్చించి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, నరసరావేపేట కలెక్టరేట్‌ల ఎదుట శుక్రవారం ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు ధర్నాలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి చంద్రబాబు మాట తప్పారని, వైసిపి అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్



నరసరావుపేటలో పల్నాడు జెసి శ్యామ్‌ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

2లో



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపతనిఖీ అధికారిఖాసిం

## జిఎంసి ఉర్దూస్కూల్లో డిఐ ఖాసిం తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జిఎంసి పరిధిలోని ప్రకాష్ నగర్ మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి.ఖాసిం శుక్రవారం సందర్శించారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, నోట్ పుస్తకాలు, వర్క్‌బుక్స్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉర్దూలో బోధించాలని, వర్క్‌బుక్స్‌కు సంబంధించి ఉర్దూ డిఐ పలు సూచనలు చేశారు. పాంశాలలో వందశాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయటం హర్షణీయమన్నారు. వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు హుస్సేన్ షరీఫ్, తాహెరున్నీసాకు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



మాచర్ల మండలం చింతల తండాకు చెందిన గొర్రెల కాపరి రామావత్ సైదా నాయక్ పిడుగుపడి గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబాన్ని వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు అందించారు. సైదానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపిపి బి.శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీను నాయక్, ఉన్నారు.



## బ్రాడీపేటను అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యం

ప్రజాశక్తి-గుంటూరు

బ్రాడీపేటను అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ స్పష్టం చేశారు. కార్పొరేటర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం బ్రాడీపేటలోని ఆయన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, పంచిపెట్టారు. అనంతరం వెంకటకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం, సచివాలయ సిబ్బంది సమన్వయంతో డివిజన్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశామన్నారు.

## బడ్జెట్‌లో ప్రాజెక్టులను ప్రభుత్వం విస్మరించింది

**ప్రజాశక్తి-గుంటూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్లో నీటి పారుదల ప్రాజెక్టులకు ఐదు శాతంలోపే కేటాయిస్తూ, ఆచరణలో మూడు శాతంలోపే వ్యయం చేస్తున్నారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, కాంగ్రెస్ పార్టీ మీడియా విభాగ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదల ప్రాజెక్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై, జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరులో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో తులసిరెడ్డి ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ ప్రాధాన్యత గల ఆంధ్రప్రదేశ్‌ను నేటి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, 2004 నుండి 2014 వరకు రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులకు బడ్జెట్లో 15 నుండి 17 శాతం వరకు కేటాయించి, పూర్తిగా ఆ నిధులు వినియోగిస్తే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ విస్మరించిందన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర ప్రభుత్వ సలహారు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, జిల్లా శాఖ 56వ సర్వసభ్య సమావేశం, పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు కె.నరసింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం స్థానిక ఏపిఎన్‌జిఒ హోంలో నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, సంఘ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు యస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి, త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. హెల్త్‌కార్డుపై అన్ని వ్యాధులకూ చికిత్స అందించే విధంగా కృషి చేస్తానని, పెండింగ్ డిఆర్‌ల సాధనకు కృషి చేస్తానన్నారు. జిల్లా ఖజానా, లెక్కల అధికారి బి.రాజగోపాలరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు పెన్షనర్ల దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. రాష్ట్ర సెక్రెటరీ జనరల్ జి.ప్రభుదాసు మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన డిఆర్ బకాయిలు, పిఆర్‌సి అరియర్లు తక్షణం విడుదల చేయాలని కోరారు. ఎపిఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, యస్.సతీష్, సీనియర్ సిటిజన్స్



నాయకులు సిహెచ్.పరమేశ్వరరెడ్డి, యన్.తిరుపతయ్య, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం 75 ఏళ్లు నిండిన 40 మంది పెన్షనర్ల దంపతుల్ని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# 'గెలిచినా ఓడినా మీ ఆలోచన మీదే'

### డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డాక్టర్ జిఎల్ శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి-ఎఎన్‌యు

సమగ్ర వికాసానికి దోహదపడే విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజెప్పేలా విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా కొనసాగిన విద్యాప్రదర్శన అందరి మన్ననలు పొందింది. మట్టిని నమ్ముకున్న అన్నదాతకు తనవంతుగా వారికి ఆధునిక వైజ్ఞానిక సాంకేతిక సహకారమిస్తూ నూతన ఆవిష్కరణలతో అండగా ఉండాలనే ఆకాంక్ష వారి ప్రదర్శనలలో ప్రస్ఫుటమైంది. మూడవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరా బాదు డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డాక్టరు జి.ఎ.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రదర్శనలు అబ్బురపరుస్తున్నాయన్నారు. నలభై సంవత్సరాల క్రిందట తన బాల్యాన్ని ఈ సం దర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి 'మీ ఆలోచన మీకే సొంతం. గెలిచినా ఓడినా మీ ఆలోచన మీదే. మీ ఆలోచన భవిష్యత్తు లో మిమ్మల్ని మంచి ఇంజినీర్లుగా,శాస్త్ర వేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దవచ్చు. మిమ్మల్ని మంచి రాజకీయ నాయకులుగా ప్రధాన మంత్రులుగా కూడా నిర్దేశించవచ్చు' అని విద్యార్థులను ఆయన ఉత్సాహపరిచారు. ఉన్నత మైన ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఉపకుల పతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లా డుతూ అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రపంచ విజ్ఞాన స్థాయిని తెలిపే అంశాలతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. ఈ అకడమిక్ ఎగ్జిబిషన్ లో భాగ స్వాము లైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రదర్శ నలకు బహుమతి ప్రదానం చేశారు.



కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రథమ బహుమతి అందుకుంటున్న సివిల్ విద్యార్థులు

విశ్వవిద్యాలయ అనుబంధ కళా శాలల జాబితాలో ప్రథమ బహుమతి చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ కళాశాల, ద్వితీయ బహుమతి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, తృతీయ బహుమతి వివిఐటి ఇంజనీరింగ్ కళాశాలలు సాధించాయి. ఎఎన్‌యు కాలేజ్ ఆఫ్ సైన్స్ లో మొదటి బహుమతి బయో కెమిస్ట్రీ విభాగం, రెండవ బహుమతి జువాలజీ-ఆక్వా కల్చర్, మూడవ బహుమతి బోటని-మైక్రో బయాలజీ సాధించాయి. ఆర్ట్స్ కళాశాల విభాగంలో వాణిజ్య శాస్త్రం, టూరిజం-హాస్పిటాలిటి మేనేజ్మెంట్, సోషియాలజీ-సోషల్ నెట్ వర్క్ లు మొదటి,రెండవ, మూడవ బహుమతులు పొందాయి. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో యూనివర్సిటీ కాలేజ్, యోగా డిపార్టుమెంట్ బహుమతులు సాధించాయి. రీసెర్చ్ సెంటర్స్ లో గాంధీయన్ స్టడీస్, మహాత్మా జ్యోతి రావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విభాగాలు మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను పొందాయి. ఫార్మసీ కాలేజీస్‌కు సంబంధించి ఇండస్ట్రియల్ ఫార్మసీ, ఫార్మా సిటీజకల్ కెమిస్ట్రీ, ఫార్మా కాగ్నసీ విభాగాలు అవార్డులు సాదించాయి. ఆర్కిటెక్చర్-ప్లానింగ్ లో బీఆర్క్, బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ బహుమతులు పొందాయి. డాక్టర్ వైఎస్సాఆర్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ విభాగంలో కంప్యూటర్ సైన్స్, సివిల్ ,మెకానికల్ ఇంజనీరింగ్ బహుమతులు పొందాయి.

## అకాల వర్షంతో రైతు బెంబేలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల నుంచి మిర్చిటిక్కిలు తీసుకువచ్చిన రైతులకు వర్షం ఇబ్బంది కలిగించింది. లారీలు, ట్రాక్టర్ల నుంచి మిర్చి టిక్కీలు దింపే సమయంలో వర్షం కురవడంతో కొన్నిబస్తాలు తడిశాయి. వెంటనే రైతులు ఉరుకులు పరుగులతో వీటిని షెల్టర్లల్లో చేర్చారు. ఉదయం 7 గంటలకు ఎండ రావడంతో వీటిని ఆరబెట్టుకున్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాలో శుక్రవారం ఉదయం కురిసిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. నాదెండ్ల 58.4 మిల్లీమీటర్లు, నకరికల్లు 37.6, యడ్లపాడు 36.2, బొల్లాపల్లి 29.2, దాచేపల్లి 29, గుంటూరు పశ్చిమ 27.6, గుంటూరు తూర్పు 25, రొంపిచర్ల 25, చిలకలూరిపేట 24.2, పొన్నూరు 22, పిడుగురాళ్ల 21.6, మాచవరం 20.2, మంగళగిరి 17.6, వట్టిచెరుకూరు 16.6, తెనాలి 12.8, ప్రత్తిపాడు 12.2, ఫిరంగిపురం 11.2, పెదనందిపాడు 10.4 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## రూ.1377.53 కోట్లతో జిఎంసి బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ల కార్పొరేటర్లు మేయర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి పాలకవర్గం కృషి చేసిందని అన్నారు. ప్రతి వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రధానంగా సిసి డ్రెయిన్లు, రోడ్లు, స్థానిక పార్కులు, రోడ్ల విస్తరణ పనులు అత్యంత వేగంగా చేపట్టామన్నారు. రానున్న కాలంలో నగరాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని మరి రెగ్యులరైజేషన్ చేయకుండా ఎవరు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. పట్టణాల్లో మురికిని శుభ్రం చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న మున్సిపల్ కార్మికులను దేవుళ్లతో పోలుస్తున్నారని, మరోవైపు వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికుల ఊసే లేదన్నారు. చదువు లేని మున్సిపల్ కార్మికులను ఎఫ్ఆర్ఎస్ ద్వారా తమ హాజరు వారే వేసుకోవాలని, అలా పంపించకపోతే వేతనం రాదని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఎఫ్ఆర్ఎస్ నుంచి మున్సిపల్ కార్మికులను మినహాయించాలని కోరారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 చెల్లించాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ గత జులైలో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయట్లేదన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చటం వల్ల ప్రభుత్వ ఉద్యోగులంటూ సంక్షేమ పథకాలు రద్దు చేశారని, మరోవైపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వట్లేదన్నారు. చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు, క్లీనర్లకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 5వ తేదీన నిర్వహించే చలోఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, లలిత, పి.పూర్ణచంద్రరావు, ఆర్.వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, విజయ్, కె.భాగ్యరాజ్, కార్మికులు పాల్గొన్నారు.

నరసరావుపేట ధర్నాలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై చర్చించి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సిలార్ మసూద్, డి.శివకుమారి, ఎ.సాల్మన్, టి.మల్లయ్య పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ నర్సరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
**I.A.352/2021 in OS.592/2017**

బిట్వీన్:-
దేవిశెట్టి నాగ సత్యవతి అండ్ అదర్స్ ...పిటీషనరు/ప్లెయింటిఫ్
మరియు
చుండూరు ఆదిలక్ష్మి అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్/డిఫెన్డెంట్స్
టు,
1) చుండూరు ఆదిలక్ష్మి W/o. క్రిష్ణమూర్తి, D.No.6-209, వాసవి నగర్, చిలకలూరిపేట.
2) చుండూరు పెద వెంకటరమేష్, S/o క్రిష్ణమూర్తి, వృత్తి:-ఫిజిక్స్‌ల్యాబ్ అసిస్టెంట్, RVR&JC ఇంజనీరింగ్ కాలేజ్, చౌడవరం, గుంటూరు
3) కనమర్లపూడి స్వర్ణమంజరి, W/o చంద్రయ్య, D.No.6-209, వాసవి నగర్, చిలకలూరిపేట
4) చుండూరు సీతా మహాలక్ష్మి, D/o క్రిష్ణమూర్తి, వృత్తి:-టీచర్ తెలుగు పండిట్, శ్రీ కందిమళ్ళ శారదాంబ Z.P.H.School, మురికిపూడి.
5) చుండూరు వెంకట ద్రాక్ష రత్నన్, D/o క్రిష్ణమూర్తి, వృత్తి:టీచర్, హిందీపండిట్, Z.P.High School, నల్లపాడు, గుంటూరు
6)చుండూరు సుగుణ, D/o క్రిష్ణమూర్తి, వృత్తి:టీచర్ (SGT), ZP ఎలిమెంటరీ స్కూల్, మైనంపాడు, నాదేండ్ల మండలం, గుంటూరు జిల్లా.

సదరు పై నెంబరు పిటిషన్ లో ఇందలి ప్రతివాదుల మీద పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ పిటీషన్ వ్యవహారం తెలిసి కూడా నోటీసులు తీసుకోకుండ కాలయపన చేయుచున్నందున సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియపరచడమైనది. ది.29-03-2023 వ తేదీన వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 నిమిషాలకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

గమనిక:శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదా తేదీ:29-03-2023

ఇట్లు
శ్రీగిరిరాజు నాగేశ్వరరావు,
పిటీషనర్ తరపు న్యాయవాది
నరసరావుపేట, పల్నాడు జిల్లా,
సెల్.నెం.9441061262.

---

నోటీసు ప్రకటన కొరకు
నరసరావుపేట అదనపు సీనియర సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి.నెం.20/2023

బిట్వీన్
గద్దె బుజంగ రావు, తండ్రి లేట్ లక్ష్మయ్య, హిందూ, 56 సం॥లు, డోర్.నెం.3-308, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా. ...పిటిషనరు
వర్సెస్
1.షేక్ మస్తాన్ వలీ, తండ్రి లేట్ ఖాసిం పీర అలియాస్ షేక్ గుంటూరు ఖాసి పీరం, ముస్లిం, వయస్సు 58 సం॥లు, డోర్.నెం.1-477, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
2.షేక్ కరిముల్లా, తండ్రి మస్తాన్ వలీ, ముస్లిం, వయస్సు 36 సం॥లు, డోర్.నెం.1-477, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
3.నందిగామ్ వేణుగోపాల్, తండ్రి పూర్ణచంద్రరావు, హిందూ, 36 సం॥లు, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
4.షేక్ సలీమ్, తండ్రి మస్తాన్ వలీ, ముస్లిం, వయస్సు 32 సం॥లు, డోర్.నెం.1-477, సాతులూరు గ్రామం, నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా. ...రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటిషనరు ఇందలి రెస్పాండెంట్లపైన క్రెడిటార్ ఐపి దాఖలు చేసియున్నారు. సదరు క్రెడిటార్ ఐపిలో ఇతరులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ఐపి దావాలో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్నా యెడల శ్రీ కోర్టు వారి యెదుట ది.31-03-2023వ తేదీన ఉదయం 10-30 నిముషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేదీ:31-03-2023

ఇట్లు
బి.సలీమ్, మడక వెంకట్రావు
పిటిషనరు తరపు న్యాయవాది,
అరండల్ పేట, నరసరావుపేట,
సెల్:8008589800.

---



## మిర్చి నిల్వలు

బ్యాగులు

| | | |
|---|---|---|
| మిర్చి దిగుమతి | : | 105,566 |
| మిర్చి ఎగుమతి | : | 110,687 |
| మిర్చి నిల్వ | : | 83,564 |

## మిర్చి ధరలు

రూపాయలలో

| | |
|---|---|
| 334 | 9,500 - 25,000 |
| నెం.5 | 10,500- 25,000 |
| 273 | 10,000 - 24,000 |
| 341 | 9,000 - 26,000 |
| 4884 | 15,500 - 21,000 |
| సూపర్ 10 | 18,000 - 24,000 |
| నాన్ ఎసి | |
| తేజ | 9,000 - 24,000 |
| బడిగి | 9,000 - 27,000 |
| దేవనూరు డీలక్స్ | 10,500- 25,500 |
| తాలుకాయలు | 6,500 - 27,000 |

---



## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్రత్తిపాడు మండల పరిధిలోని కోయవారిపాలెంలో చోటు చేసుకుంది. ప్రత్తిపాడు ఎస్ఐ డి రవీంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం కోయవారి పాలెం గ్రామానికి చెందిన దొరడ్ల సుధాకరరావు (42) ఇంటర్ వరకు చదువుకుని, బ్రహ్మకుమారిస్ అనే సంస్థ తరుపున ప్రచారం చేస్తూ ఉంటాడు. గత 8 నెలల క్రితం అతని తల్లి మరణించటంతో అప్పటి నుండి మానసికంగా కంగిపోయి ఉన్నాడని, ఈ క్రమంలో గురువారం రాత్రి గ్రామ చెరువు వద్ద బావిలో దూకి ఆత్మ చేసుకున్నాడని సుధాకరరావు తండ్రి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

---

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సినియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.47/2022

బిట్వీన్:-
వల్లభనేని వీరాంజనేయులు S/o. సుబ్బారావు. D.No.6-100-1, నాదెండ్ల గ్రామం అండ్ మండలం, పల్నాడు జిల్లా. ...పిటిషనరు
వర్సెస్
1)పిట్టల దుర్గరావు S/o సుబ్బారావు D.No.4-38, నాదెండ్ల గ్రామం అండ్ మండలం, పల్నాడు జిల్లా.
2)నంబురి సతీష్ కుమార్ S/o వీరాంజనేయులు D.No.3-112, లింగారావుపాలెం గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా. ...రెస్పాండెంట్

పై నెంబర్ లో పిటిషనర్ 1వ రెస్పాండెంటును ఇన్సాల్వేన్సిగా డిక్లేర్ చేసి 2 వ రెస్పాండెంటు పేరా 18-10-22 వ తేదీన వ్రాయించి ఇచ్చిన రిజిష్టర్ దస్తావేజును రద్దు చేయించమని ఐపి దాఖలు చేసియున్నాడు. సదరు క్రేడిటార్ ఐ.పిని గురించి ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల ది.24-03-2023 వ తేదీన పేపర్ పబ్లికేషన్ ద్వారా కోర్టు వారు తెలియజేసి ఉన్నందువలన సదరు వాయిదా రోజు ఉదయం 10-30గం॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఎవరికైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచ వలసినదిగా ఇందుమూలముగా తెలియజేయటమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:24-3-23

ఇట్లు
జి.జయ ప్రకాష్.
పిటిషనర్ తరుపున న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ : 92471 15961

---

## గ్రామ పంచాయతీ కార్యాలయము-ఈమని

దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

### టెండరు నోటీసు

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమని గ్రామ పంచాయితీ కి ఈ దిగువ తెలిపిన షెడ్యుల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు /మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయములో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారి చే గాని ది :24-03-2023 వ తేది మధ్యహ్నాం గం॥ 3.00 ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యహ్నాం గం॥ 3.30 ని॥ లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖాల చేయువారు షెడ్యుల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖల చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించ వచ్చును.

షెడ్యూల్

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1 | 2023-24 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు ప్రాజారోగ్య సామానులు సరఫరా చేయుట | 500-00 |
| 2 | 2023-24 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | 500-00 |
| 3 | 2023-24 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు ట్యూబ్ వెల్ సామానులు సరఫరా చేయుట | 500-00 |
| 4 | 2023-24 సం॥ నకు గ్రామపంచాయితీ అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట | 500-00 |
| 5 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై స్వీపర్ పోస్టులు (12) మనుషులు సర్వీసు కొరకు (1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 (ఒక్కో పోస్టుకు) |
| 6 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై ఎలెక్ట్రిషియన్ పోస్టు 1 మనుషులు సర్వీసు కొరకు (1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 |
| 7 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై లైబ్రరియన్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 |
| 8 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 |
| 9 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు (1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 |
| 10 | 2023-24 సం॥ నకు టెండరు పద్దతి పై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనుషులు సర్వీసు కొరకు(1-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 |

నిధుల లభ్యతను బట్టి చెల్లింపు జరుపబడును.

సం//- బి.సతీష్‌బాబు,
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, ఈమని

---

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE, GUNTUR
MVOP 491/2022

Between:
Jiripurapu Praveena Rani and anothers ... Petitioners
And
Kesani Ravi Teja and others .. Respondents

**R1:** Kesani Raviteja, S/o Narasimha Rao, D.No. 70-9-3/1A, 2/2, vidya Nagar, Guntur.

పై నెంబరు పిటీషన్‌ని పిటీషనర్లు నష్టపరిహారం కోరుచూ పై నెంబరు ఓ.పి.ని దాఖలు చేసినారు. అందులో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియ జేయమని ది. 20-4-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా: 20-4-2023

ఇట్లు
V.Brahmareddy,
Advocate for Petitioners
Guntur.

---

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు, పిడుగురాళ్ళ
ఓ.యస్.నెం. 180/2021

బిట్వీన్:
తెలనాకుల ప్రతాప్‌కుమార్ .... వాది
అండ్
కొనకండ్ల కాశీరామారావు ... ప్రతివాది
టు :
కొనకండ్ల కాశీ రామారావు, తండ్రి : పూర్ణచంద్రరావు, వయస్సు 49 సం॥లు, గోల్డ్ బిజినెస్, అడ్రస్ : డోర్ నెం. 15-71, నేతాజీనగర్, పిడుగురాళ్ళ, పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522413.

మీపై పైన తెలిపిన వారు రూ.6,15,400లు వసూలు చేసుకొనుటకై పై కోర్టులో పైన తెలిపిన దావా వేసియున్నారు. అట్టి దావాలో ఎన్నిసార్లు మీకు కోర్టు సమను కోర్టుద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పంపినను మీరు ఇంటివద్ద లేని కారణంగా అవి తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. కావున ఈ ప్రకటన కోర్టు సమనుగా భావించి తేది: 24-3-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ యొక్క ఆర్డరు పొందిన న్యాయవాది ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క జవాబు వేయగలరు. లేనిచో కోర్టువారు మీ యొక్క పరోక్షములో పై కేసును తీర్మానించెదరు. కావున తెలుపనైనది.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
Sk.Mastan Ali, B.A, B.L.,
Advocate,
D.No.6-238, Shabu Nagar, Miryalaguda,
Nalgonda (dist).
Cell : 9949271294.

---

## గ్రామ పంచాయతీ కార్యాలయము-దుగ్గిరాల

దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

### టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. తేది:- 17-03-2023

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలము, దుగ్గిరాల గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది. 25-03-2023 మధ్యాహ్నం 3.00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు. షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణం తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పు చేయుటకు కార్యదర్శికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1 | 2023-2024 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు | 100-00 |
| 2 | 2023-2024 సం., నకు పంపు సామాన్లు సరఫరా చేయుటకు | 100-00 |
| 3 | 2023-2024 సం., నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు | 100-00 |
| 4 | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టులు 16 మనుషుల సర్వీసు కొరకు (01-04-2023 నుండి 31-03-2024 వరకు) | 100-00 (ఒక్కో పోస్టునకు) |
| 5 | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ సర్వీసు కొరకు-1 | 100-00 |
| 6 | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ సర్వీసు కొరకు-1 | 100-00 |
| 7 | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్లు సర్వీసు-2 | 100-00 |
| 8. | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్ సర్వీసు-1 | 100-00 |
| 9. | 2023-2024 సం., నకు టెండరు పద్ధతిపై పార్కువాచర్ సర్వీసు-1 | 100-00 |

సం// ఎం.ఎస్.రామలింగేశ్వరరావు,
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, దుగ్గిరాల

---

## గ్రామ పంచాయితీ కార్యాలయము, మందడం

### టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, మందడం గ్రామ పంచాయితీకి 2023-24 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 28-03-2023వ తేదీ మధ్యాహ్నం గం॥ 3-00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3-30 ని॥ లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

| వ. నెం. | వివరములు | టెండరు ధరవత్తు |
|---|---|---|
| 01. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావతు | రూ.200-00 |
| 02. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 03. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట | రూ.200-00 |
| 04. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట | రూ.100-00 |
| 05. | 2023-24 సం॥నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతిపై పని చేయుటకు పోస్టులు -16<br>1.స్వీపర్ (కం) డ్రైన్ క్లీనర్ పోస్టులు -14<br>2.ఎలక్ట్రీషియన్ పోస్ట్ -1<br>3. టర్న్ కాక్ పోస్ట్ -1 | ఒక్కొక్క పోస్టు కి రూ.50-00 |

(సం॥) పి.మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, మందడం

---

## సత్తెనపల్లి పురపాలక సంఘం

### బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 145/2023/ఇ1 తేది: 17-03-2023

సత్తెనపల్లి పురపాలక సంఘమునకు సంబంధించి శానిటేషన్ నిర్వహణకు ఉపయోగించి పాడై నిరుపయోగమైన ఆటోలు -3 నెంబర్లు, పాడైపోయిన ఇతర వాహనములు మరియు మెటీరియల్స్, శానిటేషన్ విభాగములో సేకరించిన ప్లాస్టిక్ మెటీరియల్, వీధి దీపముల నిర్వహణకు ఉపయోగించగా పాడైపోయి, నిరుపయోగమైన ఎలక్ట్రికల్ విడి భాగములు, పాడైపోయినందున తొలగించిన మంచినీటి సరఫరా మరియు బోర్‌వెల్స్ సామాగ్రి మరియు పురపాలక సంఘ కార్యాలయము ఫర్నీచర్, కంప్యూటర్ విడిభాగములు మొదలగు స్క్రాప్‌నకు ది. 20-03-2023 తారీకున సాయంత్రము 4.00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయము నందు కమీషనరు గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన మరియే ఇతర అధికారిచేగాని బహిరంగ వేలము నిర్వహించబడును.

షరతులు :- 1) రూ.15,000/-లు ధరావత్తు చెల్లించిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనుటకు అర్హులుగా నిర్ణయించబడును. సదరు ధరావత్తును ది.20-03-2023న మధ్యాహ్నం 12.00 గం.లలోపున చెల్లించి పేరు నమోదు చేసుకొనవలెను.

సం॥ కె.షమ్మీ, కమీషనర్,
సత్తెనపల్లి పురపాలక సంఘము.



అవగాహన సదస్సులో పాల్గొన్న కార్మికులు

## ఆధార్ కార్డులూ లేని కార్మికులు

ప్రజాశక్తి - యడ్లపాడు

దళిత బహుజన రిసోర్స్ సెంటర్, వర్కింగ్ పీపుల్స్ కోయాలిషన్, ఇండియా లేబర్ లైన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బోయపాలెం రంగనాయక స్పిన్నింగ్ మిల్ క్వారీ క్యాంప్ ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పంచాయతీ కార్యదర్శి సాంబశివ రావు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి వివరించారు. క్వారీ వర్కర్స్ క్యాంపులో సుమారు 15 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరికి ఆధార్ కార్డులు లేవని చెప్పారు. వీరందరికీ ఆధార్ కార్డులు ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఇండియా లేబర్ లైన్ కో-ఆర్డినేటర్ మాధవరావు, విజయవాడ, గుంటూరు ప్రతినిధులు ఈశ్వర్, ఎం.సురేష్, జేమ్స్, రామారావు పాల్గొన్నారు.



ఎన్నికల వివరాలను వెల్లడిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - వినుకొండ

బార్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటిస్తున్నట్లు ఎన్నికల అధికారి వై.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందని, 20వ తేదీన పరిశీలన, 21వ తేదీన ఉపసంహరణ, 24వ తేదీన పోలింగ్, 31వ తేదీ ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని వివరించారు. ఎలక్షన్ నిర్వహణకు అదనపు అధికారిగా గాలి నాగరాజు, దూల నాగరాజు, ఎన్నికల అధికారిగా శ్రీనివాసరావు నియమితులైనట్లు తెలిపారు.

## రిజర్వేషన్లను సరిగా అమలు చేయాలి

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు**

ప్రజాశక్తి - వినుకొండ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాంగం కల్పించించి రిజర్వేషన్లను ప్రభుత్వాలు సరిగా అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం వినుకొండకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను పాలకులు తమ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. పాలకులకు వారి స్వార్థం మినహా అణగారిన సామాజిక తరగతులకు సముచిత స్థానం కల్పించడం లేదని అన్నారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు నాగమల్లేశ్వరరావు, న్యాయవాది సైదారావు, సిద్దయ్య, ఎం.మురళి యాదవ్, శ్రీను, వెంకటేశ్వర్లు, పాపారావు పాల్గొన్నారు.



# పల్నాడులో గ్రామోదయం

- వినూత్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకారం
- తొలిగా వెల్దుర్తి మండలంలో పర్యటన
- స్థానిక సమస్యలపై ప్రజల నుండి వివరాల సేకరణ
- సత్వర పరిష్కారానికి అధికారులకు అదేశాలు

ప్రజాశక్తి - నరసరావుపేట

గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రాధాన్యం ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. జిల్లాలో వినూత్నంగా నిర్వహించ తలపెట్టిన 'గ్రామోదయం' కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం వెల్దుర్తి మండలం గొల్లపాళ్లలో కలెక్టర్ ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆరోగ్య సమస్యలను పలువురు కలెక్టర్ దృష్టికి తేగా వైద్యులతో పరీక్షలకు ఆదేశించారు. కిశోర బాలికల్లో రక్తహీనత పరిశీలన పరీక్ష, లోపాలుంటే నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్థానిక పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని పంచాయతీ రాజ్ ఎఇకి సూచించారు. ఎస్సీ కాలనీలో కల్వర్టు వల్ల నీటి నిల్వ పెరిగిపోవడానికి గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. గుండె, కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ప్రత్యేక వైద్యులతో నరసరావుపేటలో సోమవారం ఉచితంగా వైద్యం చేయించేలా చూడాలని అధికారులకు చెప్పారు. భూమిలేని వారికి ప్రభుత్వ నిబంధన మేరకు 40 రోజుల్లో భూ పట్టాలు అందించాలన్నారు. జెర్రి వాగు వాటర్ సప్లయ్ స్కీమ్ కింద కొన్ని గ్రామాలకు నీరు ఇప్పటికీ అందడం లేదని స్థానికులు చెప్పడంతో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ, డిఇతో కలెక్టర్ మాట్లాడారు. అన్ని గ్రామాలకూ నీరందించాలని చెప్పారు. అనంతరం మెరసపెంటకు చెందిన ఎస్సీలు సుమారు వందమంది కలెక్టర్ కలిసి ఇంకా సర్వే నిర్వహించని భూమి ఉన్నదని, దానిని తమకు అందజేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే నిర్వహించాలని, 600 ఎకరాలకు సంబంధించి సర్వే, జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించేలా రెవెన్యూ, అటవి శాఖాధికారులను ఆదేశించారు. సత్వరమే పట్టాలివ్వాలన్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతమైన బంగారు పెంటలో పర్యటించి మత్స్యకారుల సమస్యలను అడిగి వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా బోట్ షికార్ చేసి పరిశీలించారు. బంగారుపెంట, జెండా పెంట అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను సందర్శించారు. హ్యాబిటేషన్లో ఉన్నవారికి అందరికీ కమ్యూనిటీ పట్టాలు అందించాలని రెవెన్యూ, అటవీ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యసేవలపై వివరాలు అడిగారు. రికార్డులు సరిగా నిర్వహించినందుకు ఫార్మసిస్ట్ ఎం.శ్రీనివాసుకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అద్దయ్య, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ ఈశ్వర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి జగన్నాథరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెర్రి వాగు వాటర్ సప్లయ్ స్కీమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్, గ్రామంలో నీటి నిల్వపై వివరణ అడుగుతున్న కలెక్టర్ (ఇన్‌సెట్)





సత్తెనపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేష్, విమల, ఉమశ్రీ తదితరులు.. అమరావతిలో మాట్లాడుతున్న జి.మల్లీశ్వరి

# 20న అంగన్వాడీల చలో విజయవాడ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంగన్వాడి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 20వ తేదీన నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్‌ను స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు కనీసం ఉద్యోగ భద్రత లేదన్నారు. సెంటర్లు బలోపేతం చేయడానికి నిధులు పెంచలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించలేదని చెప్పారు. బడ్జెట్లో అంగన్వాడి వేతనాల పెంపు లేదని, 2017 నుండి టీఏ బిల్లులు చెల్లింపు, సంవత్సరం పైగా సెంటర్ అద్దెలు చెల్లించడానికి నిధులు ఇవ్వలేదని అన్నారు. లబ్ధిదారులకు మెరుగైన ఆహారం అందించే దిశలో బడ్జెట్ కేటాయించలేదని, ఆహార సబ్సిడీకి నిధులు తగ్గించడం వల్ల ఐసిడిఎస్, మధ్యాహ్న భోజన పథకాల మీద తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, అంగన్వాడీల సమస్యల పరిష్కారంపైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ అలంకార్ సెంటర్లో 20న జరిగే ధర్నాలో అంగన్వాడీలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు, నాయకులు డి.విమల, జి.రజిని, జి.ఉమశ్రీ, పి.సూర్య ప్రకాష్‌రావు, కె.జగన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

విజయవాడలో చేపట్టిన ధర్నా జయప్రదం కోసం మండల కేంద్రమైన అమరావతిలోని సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని, హెల్పర్ ప్రమోషన్లు, వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలని కోరారు. 300 జనాభా దాటిన సెంటర్లను మిని సెంటర్లుగా మార్చాలని, వర్కర్లకు సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి కోరారు. అంగనవాడీలకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ అమలు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వారికి బీమా అమలు చేయాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బి.సూరిబాబు, ఎస్‌కె రఫి, ఎం.నవీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

తమకు జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడి కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరారు. ఈ మేరకు వివిధ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సమస్యలపై 20వ తేదీన విజయవాడలో ధర్నాకు తరలివెళ్తున్నట్లు నోటీసు అందించారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, నాయకులు వెంకాయమ్మ, విల్సన్ పాల్గొన్నారు.



## ఒక్క రూపాయికీ నోచని చేనేత పరిశ్రమ

**రాష్ట్ర బడ్జెట్‌పై చేనేత కార్మిక సంఘం విమర్శ**

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చేనేత పరిశ్రమకు రాష్ట్ర బడ్జెట్ మొండి చెయ్యి చూపించిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం అన్నారు. స్థానిక ఫణిదం చేనేత బిల్డింగ్‌లో శుక్రవారం విలేకర్లతో ఆయన మాట్లాడారు. రూ.2 లక్షల 79 వేల 279 కోట్ల బడ్జెట్లో నేతన్న నేస్తానికి రూ.200 కోట్లు మినహా చేనేత పరిశ్రమకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై 41 శాతం జీఎస్టీ విధించి చేనేత కార్మికులను మరణ శయ్యపై పడేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న సహకార సంఘాలకు 2014 నుండి రావాల్సిన యరన్ సబ్సిడీ, పావలా వడ్డీ, త్రిఫ్ట్ ఫండ్ గురించి రాష్ట్ర బడ్జెట్లో వుసే లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.140 కోట్లు రావాల్సి ఉన్నా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, చేనేత రంగ పరిరక్షణకు రూ.2 వేల కోట్లు చేనేతకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మొత్తం 2 లక్షల మగ్గాలున్నాయని, దీనిపై ఆధారపడి రెండు లక్షలు మంది చేనేత కార్మికులు ఉన్నారని తెలిపారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట శివదుర్గారావు మాట్లాడుతూ చేనేతను విస్మరించిన ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని, సరైన నిధులు కేటాయించకుంటే రాన్నున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వి.చిన్నదెబ్బయ్య, ఎం.బాబురావు, వి.శ్రీనివాసరావు, జి.ఏసురత్నం పాల్గొన్నారు.

# 20న అంగన్‌వాడీల చలో విజయవాడ

## మంగళగిరి, పొన్నూరులో సిడిపిఒలకు వినతులు

**ప్రజాశక్తి-గుంటూరు :** అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, దీర్ఘకాలంగా ఉన్న అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.దీప్తి మనోజ పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో ఛలో విజయవాడ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్ అయిన తరువాత జీతంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఛలో విజయవాడలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తిమనోజ, జిల్లా కోశాధికారి టి.రాధ, అర్బన్ టు కార్యదర్శి ఎం.శ్యామల, అంగన్వాడీ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సిఐటియు పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి ముత్యాలరావు, బాజీబి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గుంటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



పొన్నూరులో సిడిపిఒకు వినతి



మంగళగిరిలో సిడిపిఒకు వినతి

**ప్రజాశక్తి-మంగళగిరి :** చలో విజయవాడకు హాజరవుతామని తెలియజేస్తూ మంగళగిరి ప్రాజెక్టు సిడిపిఒ సులోచనకు అంగన్వాడీలు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు, అంగన్వాడీ నాయకులు హేమలత, సరళ, కిరణ్మయ్, విజయకుమారి, రుక్మిణి, తిరుపతమ్మ, చంద్రమ్మ, భూలక్ష్మి, కనకవల్లి, ప్రభావతి, జయశ్రీ, కరుణ కుమారి, సబిత పాల్గొన్నారు.

**పొన్నూరు రూరల్ :** చలో విజయవాడకు అంగన్వాడీలు హాజరవుతారని, స్థానిక ఐసిడియస్ కార్యాలయంలో సిడిపిఒ వెంకటరమణకు వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు ఎన్ రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు.

# 5న చలోఢిల్లీ జయప్రదం కోసం ప్రచారం

**ప్రజాశక్తి-మంగళగిరి రూరల్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కు నిరసనగా ఏప్రిల్ 5న జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో రాజధాని నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి కోరారు. మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో చలో ఢిల్లీ కార్యక్రమం ప్రచార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం రవి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటూతున్నాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నాయని దీనితో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మరో ప్రక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటులు ధరలు కల్పించడంలో ఘోరంగా పాలకులు విఫలమయ్యారని అన్నారు. ఢిల్లీలో రైతన్న ల ఆందోళనకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలు జరుపుకుండా దగా చేస్తుందని అన్నారు. మరో ప్రక్క కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కే విధంగా లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్పొరేట్ యాజమాన్యాలకు ఊడిగం చేసేందుకు కార్మికులను వారికి బానిసలుగా మార్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రజా వినాశకర విధానాలు అవలంబిస్తున్న బిజెపి కి గుణపాఠం చెప్పేందుకు సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగనున్న ఆందోళనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రవి కోరారు



ఎర్రబాలెంలో కరపత్రాని ఆవిష్కరిస్తున్న ఎం రవి తదితరులు

**ప్రజాశక్తి-దుగ్గిరాల :** ఏప్రిల్ 5వ తేదీ ఢిల్లీలో జరిగే కార్మిక ఉద్యోగ వ్యవసాయ రంగ కార్మికుల ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని పీహెచ్సీ లో శుక్రవారం ఆశ వర్కర్లతో మాట్లాడారు. బిజెపి పాలనలో ధరలు విపరీతంగా పెరిగాయని జిఎస్టి చెత్త పనులు లాంటి క్రొత్త పన్నులు విధించడం వల్ల నోట్లు రద్దు వలన చిన్న చిన్న పరిశ్రమలు మూతపడ్డాయని దీనివల్ల కార్మికులు వీధిన పడ్డారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు చౌక ధరలకు అప్పగిస్తున్నారని విమర్శించారు. ఈనెల 21వ తేదీన గుంటూరు డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు కోరారు. అనంతరం పీహెచ్సీ వైద్యాధికారి అబ్దుల్ రెహమాన్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ దుగ్గిరాల మండల అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వరమ్మ, తెనాలికి చెందిన అధ్యక్ష కార్యదర్శులు సునీత సుజాత తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాల పిహెచ్‌సిలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

## నమ్మించి తీసుకెళ్లి... దాడిచేసి దోపిడి..

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

పని ముగించుకుని ఇంటికి వెళుతున్న వ్యక్తిని అటువైపే వెళుతున్నామని ఆటోలోని వ్యక్తులు నమ్మబలికి ఆ వ్యక్తిని ఆటోలో ఎక్కించుకుని అతని పై దాడి చేసి సోమ్ము లాక్కుని ఉడాయించిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ముప్పాళ్ల గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని నరసరావుపేటలో అరటి కాయలు కావు చేసే దుకాణంలో పనిచేస్తాడు. రోజులాగా గురువారం రాత్రి 10 గంటల సమయంలో నరసరావుపేట నుండి ముప్పాళ్ల వెళ్లేందుకు నరసరావుపేట కోట సెంటర్‌లో బస్సు కోసం వేచి ఉన్నాడు. ఈ సమయంలో సత్తెనపల్లి వైపుగా వెళ్తున్నమని ఆటోలోని ముగ్గురు వ్యక్తులు సుభానిని కూడా నమ్మించి ఆటోలో ఎక్కించుకున్నారు. ఆటో ములకలూరు వద్దకు రాగానే అగ్రహారం రోడ్డు వైపునకు తీసుకెళ్లి ఆటోలోని వ్యక్తులు అతని పై దాడి చేశారు. విపరీతంగా కొట్టి తన వద్ద ఉన్న కూలి సొమ్ము దోచుకుని తనను అక్కడే వదిలేసి ఆటోలో పరారయ్యారని బాధితుతు సుభాని తెలిపాడు.

# కెఎల్‌యుకు జాతీయ స్థాయిలో ఎక్స్‌లెన్స్ అవార్డు

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నుండి అవార్డు అందుకుంటున్న కెఎల్‌యు డీన్ డాక్టర్ వి.రాజేష్

కెఎల్ విశ్వవిద్యాలయానికి ఉత్తమ నీటి వినియోగం, నిర్వహణకు జాతీయ స్థాయిలో మరో అరుదైన అవార్డు లభించింది. యునెస్కో, కేంద్రజల శక్తి, పర్యావరణ మంత్రిత్వ శాఖల సమన్వయంతో అడ్వాన్స్‌డ్ వాటర్ డైజెస్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో కెఎల్ వర్సిటీకి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డులను వర్శిటీ ప్లానింగ్ మరియు అభివృద్ధి డీన్ డాక్టర్ వి రాజేష్‌కు న్యూఢిల్లీలో గురువారం సాయంత్రం నిర్వహించిన సదస్సులో కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక సంస్థ లైఫ్ కోచ్ శివానీలు అందజేశారు. ఈ సందర్భంగా కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ భారతీయ నీటిలో పెరుగుతున్న నీటి సంరక్షణ, నిర్వహణ సమస్యలను ఎదుర్కొనేందుకు తమకు అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉందన్నారు. కెఎల్ యు కు ఇటువంటి గౌరవం లభించడం ఇది రెండవవ సారి అని గుర్తు చేశారు. డీన్ డాక్టర్ వి.రాజేష్ మాట్లాడుతూ వాటర్ డైజెస్ట్ వాటర్ అవార్డ్స్ 2022-23 కు కెఎల్ యు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో వాడిన నీరు వదాగా బయటకు పోకుండా శుద్ధిచేసి ఆ నీటిని మొక్కలకు వాడడం ద్వారా భూగర్భ జలాలను పెంచుతామన్నారు. కెఎల్ యులో చేపడుతున్న నూతన ఆవిష్కరణలు, సంబంధిత కార్యకలాపాల ద్వారా నీటిని సద్వినియోగం చేసుకోవడంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పర్యావరణ ప్రభావం, నీటి వినియోగం యొక్క ప్రభావం, ప్రతి రూపణ సౌలభ్యం, వ్యవస్థ యొక్క ప్రయోజనాలు మరియు సంస్థ అవలంబించిన నీటి నిర్వహణ పద్ధతులకు సంబంధించిన స్థిరత్వం ఈ అవార్డు కోసం పరిగణించబడే ప్రధాన పారామీటర్లుగా తెలిపారు. సోసియేట్ డీన్ కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మాచారి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో ఇంజనీరింగ్ యూనివర్శిటీలు ఈ అవార్డు కోసం పోటీపడినప్పటికీ కెఎల్ క్యాంపస్ లో పాటించే నీటి నిర్వహణ పద్దతుల వలన అవార్డు దక్కిందన్నారు.





మాట్లాడుతున్న డాక్టర్ పవని ప్రియాంక

## గుండెపోటుపై ప్రియదర్శినిలో అవగాహన

**ప్రజాశక్తి-తెనాలి**

స్థానిక కొత్తపేటలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల్లో శుక్రవారం విద్యార్థులకు కార్డియో పల్మనరి రెస్పిరేషన్ (సిఆర్‌పి)పై ఇండియర్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చింతల శ్రీనవాసరావు అధ్యక్షతన జరిగిన సడస్సులో హ్యాపి హిస్పిటల్ అధినేత డాక్టర్ పావని ప్రియాంక, మైత్రి సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ ఎ.కృష్ణసందీప్ ముఖ్యవక్తలుగా ప్రసంగించారు. కోవిడ్ అనంతర పరిణామాల్లో వయసుతో సంబందం లేకుండా గుండెపోటుకు గురౌతున్న సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో గుండెపోటుపై అవగాహన ముఖ్యమన్నారు. సిఆర్‌పి ద్వారా ఆగిన గుండె పనిచేసే అరుదైన మెళుకువలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి ఎం.భానుమతి, రెడ్‌క్రాస్ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ షేక్ జానిరసూల్, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



అవార్డుతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

## ఆర్‌విఆర్ అండ్ జెసికి బెస్ట్ ఐఈటీఈ అవార్డు

**ప్రజాశక్తి-గుంటూరు**

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్ ఇంజినీర్స్ విజయవాడ చాప్టర్ నుండి 2022 సంవత్సరానికి తమ కళాశాలలోని ఇసిఇ విభాగానికి బెస్ట్ ఐఈటిఈ స్టూడెంట్ చాప్టర్ అవార్డు లభించటం ఆనందదాయకంగా ఉందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ కళాశాల ఇసిఇ విభాగ అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు తదితరులు అధ్యాపకులు, విద్యార్థుల బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ టి.రంగబాబు, కళాశాల ఐఈటిఈ కోఆర్డినేటర్ పి.శివప్రసాద్ పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

### ఎపిజిఇఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా

**ప్రజాశక్తి-గుంటూరు :** సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ప్రత్యామ్నాయాన్ని అంగీకరించబోమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఎపిజిఇఎ) జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం (సిపిఎస్) రద్దు చేయాలన్నారు. ప్రస్తుతం రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ ఉత్తరాంచల్, తమిళనాడు తదితర రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం వలన ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఉద్యోగుల మన్ననలు పొందాయాని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉద్యోగుల, ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను రద్దుచేసి ఉద్యోగుల పక్షపాతిగా నిలబడాలని కోరారు.

# పంటను కప్పడానికి అప్పులు

- వర్షాల నేపథ్యంలో తంటాలు పడుతున్న రైతులు
- మిర్చి పంట వాన బారిన పడకుండా పట్టాల కోసం పరుగులు
- సబ్సిడీని ఎత్తేసిన ప్రభుత్వం
- భారంగా పట్టాల కొనుగోలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వర్షాల సమయంలో మిర్చి పంటను కాపాడుకోవడానికి అవసరమైన శిల్పిలిన్, టార్ఫాలిన్ పట్టాలు రైతులకు దొరకడం కష్టమవుతోంది. అనుకోని సందర్భాల్లో వాన వస్తే పంటను రక్షించుకోవడం తలకు మించిన భారమవుతోంది.



చిలకలూరిపేట మండలంలో ఈ ఏడాది 2 వేల ఎకరాల్లో మిర్చి సాగవగా నియోజవర్గం మొత్తంమీద 15 ఎకరాలు సాగైంది. ఈ పొలాలన్నింటిలో మిర్చి పంట ఇప్పుడు చేతికొచ్చింది. ఒక్కకోత పంట మాత్రం పొలంలో ఉంది. కాయ కోసిన తర్వాత సుమారు 20 రోజులు కళ్లాల్లో ఎండబెడతారు. ఆ తర్వాత టిక్కీల్లో ఇంటికి లేదా మార్కెట్‌కు తరలిస్తారు. ఈ మధ్యలో వర్షాలు వస్తే పంట తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు ఎంతో అవసరం. గతంలో ప్రభుత్వం పట్టాల కొనుగోలుకు 50 శాతం సబ్సిడీ ఇచ్చేది. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ సబ్సిడీని ఎత్తేయడంతో రైతులే మొత్తం ధరను చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. పస్తుతం శిల్పిలిన్ 60x40 సైజు పట్టా ధర మార్కెట్‌లో రూ.9 వేలుంది. 12x18 సైజు టార్ఫాలిన్ పట్టాల ధర రూ.2 వేల వరకూ ఉంది. అయితే ఇది సామాన్య రైతులకు ఆర్థిక భారంగా మారింది. పట్టాలను ఒకసారి కొంటే మూడు నాలుగేళ్లపాటు వరకే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం 24వ తేదీ వరకూ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పంటను కాపాడుకోవడానికి రైతులకు పట్టాలు తప్పనిసరిగా అవసరం. ఎకరాకు పెద్ద పట్టా అయితే ఒకటి, చిన్న పట్టాలు అయితే నాలుగైదు అవసరం అవుతాయి. ఇప్పటికే చీడపీడలను తట్టుకోవడానికి అధికంగా పెట్టుబడి పెట్టిన రైతులు తాజాగా పట్టాల కొనుగోలుకు అప్పులు చేయక తప్పడం లేదు. పట్టాలు కొనుగోలుకు వెనకాడితే కళ్లాల్లో ఉన్న పంట మొత్తం దెబ్బతింటుందనే భయం రైతులను వెంటాడుతోంది. మరోవైపు పట్టాలకు ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో వ్యాపారులు సైతం ధరలు మరింత పెంచుతున్నారని రైతులు వాపోతున్నారు.




## విత్తన గుళికల తయారీపై అవగాహన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విత్తనాలు, విత్తన గుళికల తయారీ విధానంపై రైతులకు అవగాహన కోసం స్థానిక పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 30 రకాల విత్తనాలను, విత్తన గుళికలను తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. విత్తన గుళికలు ఎకరాకు 13 కిలోల చొప్పున పొలాల్లో వేసుకుంటే భూసారం పెరగడంతోపాటు జీవవైవిద్యానికీ దోహదమవుతుందని చెప్పారు. పైరుకు కావాల్సిన పోషకాలన్నీ సమృద్ధితా అందుతాయని, దిగుబడి బాగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మహమ్మద్ యాసీన్, తిరుపతిరావు నాగార్జున, ఉమాదేవి, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.



సత్కారం పొందుతున్న దార్ల బుజ్జిబాబు

## బాలసాహితీవేత్తకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చెన్నయ్‌లోని తెలుగు వెలుగు సాహితి సాంస్కృతిక సంస్థ ద్వారా బాలసాహితీ రత్న అవార్డును ఉగాదికి జాతీయ పురస్కారంగా స్వీకరించిన ప్రముఖ బాల సాహితీవేత్త దార్ల బుజ్జిబాబును స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం సత్కరించారు. జనవిజ్ఞాన వేదిక, యంగ్‌మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, కళాతోరణం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుజ్జిబాబును ఎవి శివయ్య, సిహెచ్ విన్సెంట్‌పాల్, ఎం.వెంకటేశ్వర్లు, పి.రామారావు, కొటేశ్వరావు, పి.నాగేశ్వరావు, రాజేష్ పాల్గొన్నారు. 20 ఏళ్లుగా బాల సాహిత్యాన్ని రాస్తున్న బుజ్జిబాబు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన తెలుగుభాషా విశిష్ట పురష్కారాన్ని అందుకున్నారు. బాల సాహిత్యంలో కథ, గేయ కథ, గేయం, నవల, నాటిక, వ్యాసం వంటి ప్రక్రియలతో 70 పుస్తకాలకు పైగా ప్రచురించారు.

## ఆధార్ అనుసంధానం 85 శాతం పూర్తి

**ప్రజాశక్తి - ముప్పాళ్ల :** అందరి ఓటర్ కార్డులను వారి ఆధార్ కార్డుతో అనుసంధానించాలని తహశీల్దార్ భవానీశంకర్ చెప్పారు. ఈ అంశంపై బూత్ లెవల్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో 85 శాతం ఓటర్‌కు ఆధార్ అనుసంధానం పూర్తయిందని, 20వ తేది నాటికి 90 శాతం పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోకు కుర్చీలు, డస్ట్ బిన్నులు

ప్రజాశక్తి - వినుకొండ

కొచ్చర్ల పూజా ట్రేడర్స్ కారంసెట్టి వెంకటేశ్వర్లు ధర్మపత్ని నాగరత్నమ్మ జ్ఞాపకార్థం స్థానిక ఆర్టీసీ డిపోకు కుర్చీలు డస్ట్ బిన్నులను సమకూర్చారు. వీటిని డిపో మేనేజర్ బి.కోటేశ్వరనాయక్‌కు పిడిడి వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు. ఎస్.రామిరెడ్డి, డి.నాగరాజ కుమార్, ఐ.ఆంజనేయులు, ముజీర్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ శామ్యూల్

## చదవడం, రాయడంపై శిక్షణ

ప్రజాశక్తి - వినుకొండ

ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్)పై రెండ్రోజుల శిక్షణ స్థానిక లయోలా హైస్కూలులో శుక్రవారం ప్రారంభమైంది. శిక్షణను డీఈవో శామ్యూల్ సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు చక్కగా చదవడం, రాయడం, గణిత ప్రక్రియలు నేర్పడం అన్నింటి కంటే ముఖ్యమని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎంఒ శ్రీనివాసరావు, ఎంఇఒ జఫ్రుల్లా, యోగేశ్వరరావు, హెచ్‌ఎం ఫాదర్ రవి, ఆర్‌పిలు శారద, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 200 మందికి అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం భవన ప్రాంగణంలో సంఘ సభ్యులు శుక్రవారం 200 మంది పేదలకు అన్నదానం చేశారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2014 నుండి విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల మరణించిన గంగినేని వీరయ్య చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. సంఘ సభ్యులు జి.నాగేంద్రుడు, ఎ.రామలింగేశ్వరరావు, నారాయణరావు, దీక్షితులు, జోజయ్య, రాఘవయ్య, ఎ.వెంకటేశ్వరరావు, ఎంవి.శర్మ పాల్గొన్నారు.




భోజనం వడ్డిస్తున్న సంఘం సభ్యులు



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి

## సివిల్ కోర్టుకు డిగ్రీ విద్యార్థుల సందర్శన

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణం లోని గంగినేని కల్యాణి గవర్నమెంటు డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రాజెక్టులో భాగముగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టును శుక్రవారం సందర్శించారు. కోర్టులో జరిగే కార్యక్రమాల గురించి వివిధ రకాల కేసులు విచారణ గురించి వారికి న్యాయవాదులు వివరించారు. న్యాయమూర్తి ఏ తౌషీద్ హుస్సేన్ మాట్లాడుతూ అందరూ బాగా చదువు కొని భవిష్యత్తు కు బంగారు బాట వేసుకోవాలని చెప్పారు. చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్షలు, వివిధ ఉద్యోగాలకు సన్నద్ధమవ్వాల్సిన విధానంపై వివరించారు. కార్యక్రమంలో పివి రమణరెడ్డి, కె.చెన్నకేశరెడ్డి, గౌస్‌మొహిద్దిన్ ఖాన్, తిరుపత్తిరావు, నాగరాజు పాల్గొన్నారు.

## మొత్తం పన్ను చెల్లిస్తే వడ్డీ మాఫీ

**ప్రజాశక్తి-చిలకలూరిపేట, మాచర్ల :** ఆస్తి పన్ను, ఖాళీ స్థలాలపై పన్నును ఈ నెలాఖరులోపు మొత్తం చెల్లిస్తే ఈ ఆర్థిక సంవత్సరం వడ్డీని మాఫీ చేయనున్నట్లు చికలూరిపేట, మాచర్ల మున్సిపల్ కమిషనర్లు సిహెచ్ గోవిందరావు, ఇవి రమణబాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవార ఒక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అన్ని నగరపాలక, పురపాలక సంఘాల్లోని పన్ను చెల్లింపుదారులకు వడ్డీని మాపీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 34 జీవోను గురువారం విడుదల చేసినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సెలవు రోజుల్లోనూ ఉంటారని, పన్ను చెల్లించేవారు చెల్లించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయ అధికారులు కూడా స్పందించాలని మాచర్ల కమిషనర్ కోరారు. తహశీల్ధార్, పోలీసుస్టేషన్, పిడబ్ల్యూడి, టెలికామ్, ఆర్ అండ్ బి, పోస్టు ఆఫీసు, రైల్వే తదితర ప్రభుత్వ కార్యాలయాల పెండింగ్ బకాయిలు వడ్డీతో కలిపి రూ 2.50 కోట్లు ఉందన్నారు. కొందరి మొండి బకాయిల వసూలుకు లీగల్‌గా స్పందించేందుకు యోచిస్తున్నామని చెప్పారు. గతేడాది డిమాండ్ రూ.4.40 కోట్లు కాగా, ఇప్పటికే రూ 3.కోట్లు వసూలైనట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వసూలు 15 శాతం పెరుగుతుందన్నారు.

## కార్యాలయాల్లోని పాతవస్తువుల వేలం

**ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ :** స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో మూలనపడిన పాత వస్తువులకు అధికారులు మిషన్ శోభకృత్‌లో భాగంగా శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. తహసీల్దార్ , మండల పరిషత్, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ కార్యాలయాలు, సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖ వివిధ గ్రామ పంచాయతీలు, ఆరోగ్య కేంద్రాల్లో పనికిరాని పాత వస్తువులకు వేలం వేశారు. 25 మంది వ్యాపారులు ఒక్కొక్కరు రూ.10 వేల ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. సత్తెనపల్లికి చెందిన పాత ఇనుము వ్యాపారి రూ.90 వేలకు వేలాన్ని దక్కించుకున్నాడు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.నగేష్, ఎంపిడిఒ జీవి సత్యనారాయణ వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల

బాపట్ల జిల్లా చీరాలకు చెందిన ఎరుకల సామాజిక తరగతికి చెందిన మీసారపు ఆంజనేయులును కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా ఎరుకల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.మోహన్ కుమార్ ధర్మ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం ఆయన విలేర్లతో మాట్లాడుతూ గొర్రెలు అమ్మిన తాలూకు డబ్బులను ఆంజనేయులుకు ఇవ్వని రొంపిచర్ల మండలం ఆరేపల్లికి చెందిన చిన్ని గంగారావు, అతని కుటుంబీకులు తరచూ దూషిస్తున్నారని, వారిపై రొంపిచర్ల ఫిర్యాదు చేసినా నమోదు చేయలేదని అన్నారు. ఇదే కొనసాగితే ఉద్యమిస్తామని చెప్పారు.

# గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పరిశీలన



పాఠశాలలో ప్రత్యేకాధికారి పరిశీలన

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని మాదినపాడు గ్రామ సచివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి అయిన ఎంపిడిఒ వై.మహాలక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఎస్‌డిజి సర్వేను త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు అవసరమైన ధ్రువపత్రాల జారీ ప్రక్రియలో జాప్యం చేయొద్దని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలోని వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చాలని సిబ్బందికి సూచించారు. పారిశుధ్య పనులు పక్కాగా నిర్వహించాలని, ప్రజలకూ దీనిపై అవగాహన పెంచాలని చెప్పారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మాధవిలత, పంచాయతి కార్యదర్శి రామకోటేశ్వరరావు, సర్పంచ్ లింగారెడ్డి, ఎంపిటిసి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని తమ్మవరంలో మండల ప్రత్యేక అధికారి ధనలక్ష్మి, ఇతర అధికారులు పర్యటించారు. అంగన్వాడి సెంటర్లను వారు పరిశీలనతోపాటు గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, తహశీల్దార్ క్షమారాణి, వైద్యాధికారి వెలుగొండరెడ్డి పాల్గొన్నారు.



## లైన్‌మెన్‌ను నియమించాలని వినతి

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని తుమ్మపూడిలో కరెంటు లైన్‌మేన్ ని వెంటనే నియమించాలని కోరుతూ శుక్రవారం పంచాయతి కార్యదర్శి సునీతకు ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిపిఎం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ గ్రామంలో అయిదు ఆర్ నెలలుగా కరెంట్ లైన్ మేన్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, మొక్కజొన్న పూత దశలో పాలు పోసుకుంటుందని ఈసమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే పంట దిగుబడి తగ్గుతుందని చెప్పారు. ప్రస్తుతం పెదపాలెం నుంచి విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరావూరు నుంచి కానీ దుగ్గిరాల నుంచి విద్యుత్ సరఫరా చేస్తే కొంత ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. లైన్‌మెన్‌ని వెంటనే నియమించి, సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వి .సాంబశివరావు, గ్రామ కార్యదర్శి ఎం.నరసింహారావు, జి .యోహాను, కె.స్టాలిన్, ఎం.నందయ్య, బి.సాంబశివరావు, డి. వీరరాఘవులు, బాజి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ ఎ.సత్యనారాయణ, ఎఇలు ఎన్.నాగమల్లేశ్వరరావు, షణ్ముఖరావు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కృష్ణనగర్, ప్రకాష్‌నగర్, ప్రజాశక్తి కార్యాలయం, కెవిఆర్ ప్రైమ్, డోలాస్‌నగర్ ఏరియాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అలాగే అరవింద హైస్కూల్ రోడ్డు, డిమార్ట్ ఏరియా, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుండి ప్రత్యేక సేవాశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని విటిజెం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో నేటి నుండి 24వ తేదీ వరకు నవులూరులో ప్రత్యేక సేవా శిబిరం నిర్వహిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ జి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ బృందానికి జి .అనుష ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.



## కొల్లిపరలో రేపు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - కొల్లిపర

ఈ నెల 19న కొల్లి పరలో జరగనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి కౌన్సిలర్లు గెడ్డటి సురేంద్ర, ఝాన్సీ వాణి దంపతులు కోరారు. ఈ నేపథ్యంలో అంబేడ్కర్ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 'కదలిరా అంబేడ్కర్ వారసుడా' పాటల సీడీని శుక్రవారం కొల్లిపరలో సురేంద్ర ఆవి ష్కరించారు. ఆరోజు సాయంత్రం 4 గంటలకు తెనాలి వీఎస్ఆర్ కళాశాల నుంచి కొల్లిపర వరకు భారీ ర్యాలీ నిర్వ హించనున్నట్లు సురేంద్ర చెప్పారు. ముఖ్యఅతిథిగా తమిళ నాడుకు చెందిన విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు, ఎంపి డాక్టర్ తిరు మావళవన్ పాల్గొననున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.ప్రభాకర్, పి.గంగాధర్, ఎ.శేఖర్, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండల కేంద్రంలో ఎపి గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆకలి పోరు నిరసన కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం ఐదో రోజుకు చేరింది. పోరాట శిబిరం నుండి ప్రదర్శన ప్రారంభించి గ్రామ వీధిలో ప్రదర్శన నిర్వ హిం చారు. శుక్రవారం దీక్షలో గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్ రామారావు, నాయకులు పాల్గొన్నారు. పోరాట శిబిరంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు పాల్గొని గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న 150 మంది కార్మికుల్లో 100 మంది పదివేల లోపు జీతం తీసుకుంటున్నారని, వీరికి కూడా 3 నుండి 8 నెలల పాటు జీతాలు బకాయి ఉన్నాయని ఇలా అయితే గ్రామ పంచాయతి కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. మండలంలోని గ్రామపంచాయతి కార్మికులకు 3 నుంచి 8 నెలలు బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెల జీతాలు ఇవ్వాలని, టెండర్ విధానం రద్దు చేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, గ్రీన్ అంబాసి డర్లకు ప్రభుత్వమే పదివేల రూపాయలు జీతం ఇవ్వాలని మొదలైన సమస్యలను పరి ష్కరించాలని కోరారు. రైతు సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపిన తెలిపారు.కార్యక్రమంలో ఫిరంగిపురం పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు యన్.శ్రావణ్ కుమార్, శివమ్మ, నాగమల్లేశ్వరి, బాలయ్య, జోజి బాబు, విల్సన్, కర్ర వెంకయ్య, ఏసుదాసు, కర్ణమ్మ, అనసూయ, మరియమ్మ, మినకా రావు, చుక్కా మోషే, సిహెచ్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో ఆకలిపోరు దీక్షలో పాల్గొన్న కార్మికులు

## బడ్జెట్‌లో చేనేత కార్మికులకు అన్యాయం : టిడిపి బిసి సెల్

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు, చేనేత పరిశ్రమకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావు విమర్శించారు. స్థానిక శ్రామికనగర్‌లోని మగ్గాల షెడ్‌లో పనిచేస్తున్న చేనేత కార్మికులను శుక్రవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ధనంజయరావు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 11 శాతం గా ఉన్న చేనేత కార్మికులకు, 2023- 24 వార్షిక బడ్జెట్‌లో రెండు వందల కోట్లు కేటాయించారని, జగన్మోహన్ రెడ్డికి చేనేత వారి పట్ల ఉన్న మమకారం ఏపాటిదో తెలుస్తోందని అన్నారు. చేనేత ముడి సరుకులు నూలు, రంగులు రసాయ నాలపై ప్రభుత్వ సబ్సిడీలపై కేటాయింపులు చేయ లేదని, చేనేత సొసైటీ కార్మికుల కోసం సబ్సిడీ రూపంలో అందించే పావలా వడ్డీ నూలు పై సబ్సిడీపై ఎటువంటి ప్రస్తావన చేయలేదని విమర్శించారు నష్టాల్లో ఉన్న ఆప్కోకు గ్రాంటు ఏ రూపంలో మంజూరు చేస్తున్నారో తెలపలేదన్నారు. ఆర్భాటంగా చేనేత కులాలకు కార్పొరేషన్ల పేరిట పదవులు ఇచ్చి ఆయా కార్పొరేషన్లకు వంద రూపాయలు కూడా నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని,. తక్షణం నేతన్న నేస్తం పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలోని చేనేత కార్మికులు, అనుబంధ వృత్తిదారులందరికీ వర్తింపజేయాలని అన్నారు. అందుకుగాను బడ్జెట్ ను సవరించి చేనేతకు ఐదువేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ధనంజయరావు

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాశక్తి-పెదనందిపాడు:** బాల, బాలికల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత అని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పెదనందిపాడులోని విశ్రాంత ఉపా ధ్యాయుల భవనంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ వి సుజాత దేవి అధ్యక్షతన జరిగిన బాలల హక్కుల గురించి అవగాహన కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాల్యవివా హాల వల్ల జరిగే అనర్థాల గురించి, వాటి చట్టాల గురించి, గ్రామ స్థాయి బాలల రక్షణ కమిటీని నియ మించు కోవాల్సిన ఆవశ్యకత, ఎవరెవరు సభ్యులుగా ఉండాలి, వారి విధుల గురించి వివరించారు. సూపర్‌వైజర్లు ఎస్.భారతి, ఎండి జరీనా, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదులో తప్పొప్పులను సరిచేసుకోండి

**ప్రజాశక్తి-తెనాలి:** ఈ క్రాప్ నమోదులో తప్పొప్పులను తక్షణమే సరి చేయించు కోవాలని మండల వ్యవ సాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ శుక్రవారం చెప్పారు. రూరల్ గ్రామం పెదరావూరు, సంగంజాగర్లమూడి ఆర్బీకేలను, పంట పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో రబీలో రైతులు దాదాపు 7126 ఎకరాల్లో మొక్కజొన్న, 2797 ఎకరాల్లో జొన్న, 65 ఎకరాల్లో మినుము, 2,573 ఎకరాల్లో పెసర సాగుకు సంబంధించి నమోదు చేసు కున్నా రన్నారు. ఆర్బీకేల్లో ఈ క్రాప్ నమోదు జాబితా ప్రచురిం చామని, తప్పొప్పులుంటే 18వ తేదీ శనివారం నాడు సరిచేయించు కోవాలని, ఆర్బీకేలలో సంప్రదించాల్సిందిగా కోరారు

## టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు హవా కొనసాగుతుండడంతో తాడేపల్లిలో ఆ పార్టీ కార్యకర్తలు శుక్రవారం సంబరాలు చేశారు. పట్టణాధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద టపాసులు కాల్చారు. వెంకట్రావు మాట్లాడుతూ వైసిపి పతనం ప్రారంభమైందని విమర్శించారు. టిడిపిని గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. డి.దాసు, సిహెచ్. సుబ్బారావు, ఇట్టా భాస్కర్, టి.వెంకన్న, బి.రామకృష్ణ, కె.శివప్రసాద్, ఆదిలక్ష్మి, దుర్గారావు, డి.శౌరి తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి రూరల్:** ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి టిడిపి మండల కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి ఓటర్లు తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు. **నరసరావుపేట:** స్థానిక టిడిపి కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు విజయ దుందుభి మోగిస్తారని సంతోషం వ్యక్తం చేశారు. 2024 జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపీ పతనానికి ఇది ఆరంభమని అభిప్రాయపడ్డారు.





## ప్రముఖ రచయిత కొండముది వర్మకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలి పెమ్మసాని థియే టర్‌లో సంవత్సరం పాటు నిర్వహిస్తున్న శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 'ధనమా దైవమా' చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల కార్యక్రమంలో ప్రముఖ సాంఘిక నాటక కళా కారుడు, రచయత కొండముది వర్మను పట్టణ టిడిపి లీగల్ సెల్ నాయకులు అబ్దుల్ ఆరిఫ్, అప్పల కిషోర్, ప్రదీప్ కుమార్ తదితరులు సత్కరించారు.

## నేడు పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూలు 24 వ వార్షికోత్సవ వేడుక శనివారము జరగనున్నట్లు స్కూలు డైరెక్టర్ డాక్టర్ కోనూరు జయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి డాక్టర్ కేజీ శంకర్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సందేశాత్మక నాటికలు , ప్రదర్శనలు, విద్యార్థుల నృత్యాలు ఉంటాయని తెలిపారు.



## ఎమ్మెల్యేను కలిసిన యార్డు సభ్యులు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మార్కెట్ యార్డు నూతన సభ్యులు గుంటూరులోని వెసిపి కార్యాల యంలో ఎమ్మెల్యే కిలారి వెంకటరోశ య్యను కలిసి ధన్య వాదా లు తెలిపారు. ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలు వాతో సన్మానించారు. ఎమ్మె ల్యేను కలిసిన వారిలో పొన్నూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఎ. వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జి. పద్మావతి, యార్డు డైరెక్టర్ ఎం.రాజు, బి.ఉదయశంకర్, కె. దుర్గాసాయి, టి.సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.



## సెలూన్ చైర్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లికి చెందిన బార్బర్ షాప్ నిర్వాహకుడు పులివర్తి సురేష్‌కు సెలూన్ చైర్ ను టిడిపి నాయకులు అందజేశారు. తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహ కారంతో శుక్రవారం తాడేపల్లి మండల తెలుగుదేశం కార్యాలయంలో ఓ కార్యక్రమం జరిగింది. సెలూన్ చైర్ అడిగిన వెంటనే తనకు పంపించిన నారా లోకేష్ కు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, టిడిపి గ్రామ కార్యదర్శి బి. రమేష్, తెలుగు రైతు మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కె.మాణిక్యరావు, ఉపాధ్యక్షులు ఎం.రాజేష్, టిఎన్ఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు జి. ప్రవీణ్, కాజ భరత్, కె.కృష్ణ బాబు, కాలే ప్రసాద్, కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంట అకాల వర్షం

**గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. కళ్లాల్లో ఉన్న మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలు కాపడుకోవడానికి ఉరుకులు పరుగులు పెడుతున్నారు. మూడో కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి, కోత దశలో ఉన్న పత్తి పంటలు తడిస్తే భారీ నష్టం వస్తుందని పల్నాడు జిల్లా రైతులు తెలుపుతున్నారు.**

## ఎంటిఏ మీడియా కన్వీనర్‌గా దరియావలి



**ప్రజాశక్తి-గుంటూరు:** మైనార్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్‌గా షేక్. దరియా వలి నియమితులు అయినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎఫ్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యాశాఖ ఉత్తర్వులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు చేరవేయటంలో కృషి చేస్తున్న దరియావలికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్.కలీం తదితరులు అభినందనలు తెలిపారు.



## అడ్మిషన్స్ డైరెక్టర్‌గా అనిత

**ప్రజాశక్తి-ఎఎన్‌యు** :ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్‌గా ఆచార్య జి అనితను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల నుండి ఆమె ఈ ఉత్తర్వులను అందుకున్నారు. ప్రస్తుతం డైరెక్టర్‌గా పనిచేస్తున్న హరిబాబు టంగుటూరి ప్రకాశం యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా వెళ్తున్న క్రమంలో అనితను నియమించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న మర్రెడ్డి

## టేబుల్ టెన్నిస్‌లో యూనివర్సల్ విద్యార్థిని ప్రతిభ

**ప్రజాశక్తి-గుంటూరు :** ఆలిండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో యూనివర్సల్ కాలేజి విద్యార్థిని ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సి.హెచ్.కేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం విద్యార్థిని షేక్.ఆఫ్రీన్‌ను కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ఫాదర్ మర్రెడ్డి అభినందించారు. ఈనెల 11, 12 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో ఆఫ్రీన్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆఫ్రీన్‌కు అభినందనలు తెలిపిన వారిలో డిప్లమా ప్రిన్సిపాల్ యం. జయరామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులున్నారు.



పొన్నూరు మండలం తాళ్లాయపాలెంలో పిడుగు పడి దగ్ధమైన వరి కుప్పలు

## పిడుగుపాటుకు రెండున్నరెకరాల వరికుప్పలు దగ్ధం

**ప్రజాశక్తి - పొన్నూరు రూరల్**

పొన్నూరు మండలం తాళ్ల పాలెం గ్రామానికి చెందిన రైతు పోకల వెంకటేశ్వరరావుకు చెందిన రెండున్నర ఎకరాల వరి కుప్పపై పిడుగు పడిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పిడుగు పడటంతో వరికుప్ప పూర్తిగా దగ్ధమైందని రైతు కన్నీరు మున్నీరయ్యారు.



**ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్**

అకాల వర్షాలు మిర్చి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వాతావరణ మార్పులు కారణంగా సత్తెనపల్లి మండలం లో శుక్రవారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో మోస్తరు వర్షం కురిపిస్తుంది. కల్లాల మీద వున్న మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కల్లాలపై టార్పాలిన్ పట్టాలు కప్పారు. ఒకపక్క తెగుళ్ళు మరోపక్క అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి పంటలకు తెగుళ్ల సోకడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. వర్షాలు కారణంగా మిర్చి ధరలు తగ్గుతాయని ఆందోళన చెందుతున్నారు.

**ప్రజాశక్తి - వినుకొండ**

అకాల వర్షాలకు నియోజకవర్గంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా మిరప, పత్తి, పొగాకు పంటలు సాగులో ఉండగా కళ్ళల్లో మిరప కోత కోసి ఆర పెట్టారు. పొగాకు కోతను కొష్టాల్లో ఆరి చెక్కులు తొక్కేందుకు సిద్ధంగా ఉంచారు. పత్తి పంట కూడా కొన్నిచోట్ల పొట్ట పగిలి కోత దశలో ఉండటం వలన రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి కళ్ళల్లో ఉన్న మిరపను తడవకుండా కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేయకపోవడంతో రైతులు వద్ద కళ్ళల్లో ఉన్న మిరపను



గుంటూరు మిర్చియార్డులో ..



వినుకొండ మండలంలో కళ్లంలో ఆరబోసిన మిర్చి

కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతూ టెంట్ హౌస్ లను ఆశ్రయించి మిరపపై కప్పి తడవకుండా జాగ్రత్తలు పాటించారు. మిరప కొన్నిచోట్ల రెండు కోతలు పూర్తి కాగా, మూడో కోతకు సిద్ధంగా ఉంది. మూడు రోజులపాటు వరుసగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చేసిన హెచ్చరికలు, రెండు రోజులుగా వాతావరణం మార్పులతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మూడో కోతుల సిద్ధంగా ఉన్న మిరప అకాల వర్షానికి తడిస్తే తీవ్రంగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కోత దశలో ఉన్న పత్తి, కొష్టాల్లో ఉన్న పొగాకు తడిస్తే నష్టపోయే పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు.

**ప్రజాశక్తి -పెదనందిపాడు**

అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలో రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. మండలంలో ప్రధానంగా సాగుతున్న మిరప, మొక్కజొన్న, పొగాకు, శనగ పంటలకు ఈ వర్షం తీవ్ర నష్టానికి గురిచేస్తుందని రైతులు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున మరియు మధ్యాహ్నం భారీ వర్షాలు కురవడంతో మిర్చి ఎండబెట్టేందుకు కల్లాలు వేసిన రైతులు నిద్రాహారాలు మాని కల్లాల దగ్గరే ఉండవలసిన పరిస్థితి నెలకొంది. తీవ్ర ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల రాత్రి సమయంలో పట్టలు కప్పుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, అధిక పెట్టుబడులతో సాగుచేసిన పంట చేతికొస్తున్న దశలో ఈ అకాల వర్షాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రభుత్వం టార్పాలిన్ పట్టాలను సబ్సిడీ మీద అందించాలని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



పెదనందిపాడు మార్కెట్ యార్డులో తడిచిన మిర్చిని ఆరబెట్టుకుంటున్న రైతులు

## గాలులు వీస్తే ఉద్యాన పంటలకు నష్టం

**ప్రజాశక్తి-దుగ్గిరాల :** డెల్టా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం కురిసిన వర్షాలకు డెల్టా ప్రధాన కాలువలతో పాటు ఇతర కాలువలకు నీటి సరఫరాను నిలిపి నామమాత్రంగా విడుదల చేస్తున్నారు. శుక్రవారం డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ కు కేవలం 716క్యూసెక్కుల నీటిని మాత్రమే వదిలారు. హై లెవెల్ ఛానల్ కు పూర్తిస్థాయిలో నిలిపివేయగా రేపల్లె కాలువకు 96 నిజాంపట్నం తూర్పు కాలువ 52 పశ్చిమ కాలువ 17 నిజాంపట్నం పడవల కాల్వకు 67 కొమ్మ మూరు కాలువకు 760 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మండలంలో మొక్కజొన్న, అరటి, ఉద్యాన పంటల రైతులు వర్షాలకు తోడు ఈదురు గాలులు పెరిగితే పంట చేతికి రాదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**ప్రజాశక్తి-సత్తెనపల్లి :**పట్టణంలోని గార్లపాడు బస్టాండ్ సెంటర్లో పాత గ్రంథాలయం బిల్డింగ్ శిథిలమైపోయింది. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి ఆ బిల్డింగులో శిథిలమైన భాగంలో సిమెంట్ పెచ్చులు, ఇనుప ఊసలు ఊడిపడ్డాయి. అంతకు ముందు ఆ రోడ్డులోనే కొంతమంది దాటి వెళ్ళగానే ఈ సిమెంటు పిచ్చుకలు, ఇనుపసువులు ఊడిపడ్డాయి. దీంతో తటిలో ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ బిల్డింగ్ శిథిలాలు ఊడిపడి పెద్ద ప్రాణ నష్టం జరగక ముందే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



సత్తెనపల్లిలో పెచ్చులూడిన గ్రంథాలయ భవనము



మాట్లాడుతున్న పార్థసారధి

## ప్రపంచ దేశాల చూపు మన వైపే

### విజ్ఞాన్స్ జాతీయ సృజనాంకురలో ప్రొఫెసర్ పార్థసారధి

**ప్రజాశక్తి-గుంటూరు**

ప్రస్తుతం ప్రపంచ దేశాల చూపు అంతా మన దేశంవైపే ఉందని షిబ్‌పూర్‌లోని ఐఐఈఎస్‌టీ డైరక్టర్ ప్రొఫెసర్ పార్థసారథి చక్రబర్తి అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ జాతీయస్థాయి 'సృజనాంకుర-2కే23' శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముఖ అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పార్థసారథి చక్రబర్తి మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని ఒకరికొకరు పంచుకుంటేనే కొత్త కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. సరికొత్త ఇన్నోవేషన్స్‌ను సృష్టించే విద్యార్థులు వాటిపై పేటెంట్స్‌ను పొందడం వలన దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఏపీ ప్రభుత్వ ఐఅండ్‌పిఆర్ అడ్వైజర్ రాజీవ్ వైఎస్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక్క ఐడియాతో జీవితాన్ని మార్చేసుకోవచ్చని అన్నారు. దేశంలో ఎన్నో సమస్యలున్నాయని, వాటిలో ఒక్క సమస్యకు సృజనాత్మకతతో కూడిన పరిష్కారం కనుగొంటే జీవితంలో స్థిరపడిపోవచ్చన్నారు. విద్యార్థులకు తపన ఉంటే ఏదైనా సాధించొచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు సరికొత్త ఆలోచనలు, క్రియేటివిటీతో ప్రపంచాన్ని శాసించొచ్చని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు వినూత్నతను చాటుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 9 కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు.

## సాగునీటి కాల్వల మరమ్మతులు చేపట్టాలి

### సంయుక్త కలెక్టర్ రాజకుమారి

**ప్రజాశక్తి-గుంటూరు**

పంట పొలాలకు సక్రమంగా సాగు నీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటి నుండే కాల్వల మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నల్లమోతు శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జెసి రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇరిగేషన్ కెనాల్స్‌లో 80 పనులకు రూ.7.9 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు రూపొందించి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కానీ రైతులు నీటి తీరువా ఎంత చెల్లిస్తే అంత వరకే పనులు మంజూరు చేస్తున్నారని, ఇరిగేషన్ ఎస్.ఈ ఉమామహేశ్వరరావు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ రైతులందరూ నీటి తీరువా చెల్లించే విధంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో రైతులు తమ పంటల రిజిస్ట్రేషన్ చాలా తక్కువగా నమోదు చేసుకుంటున్నారన్నారు. శనగపంట పండించే బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని 14 మండలాల్లోని 77 ఆర్బికే లలో రైతులు సియంఏపీపీ యాప్ ద్వారా తమ పంట సాగు వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 69 ఆర్‌బికేలలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను గ్రౌండింగ్ చేశామని, వీటిలో టార్ఫాలిన్ పట్టాలు, ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, నాగళ్ళు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే సీసీఆర్సీ కార్డులున్న కౌలు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని బ్యాంకులకు సూచించారు.సమావేశం అనంతరం మంగళగిరి మండలం కొత్తపాలెం రైతు కల్లం శివరామిరెడ్డి సేంద్రీయ ఎరువులతో తన పొలంలో పండిన లాం స్వర్ణ రకం పసుపును, 70 తొనలతో మాంగో ఫ్లేవర్ గల ఇండోనేషియన్ వైరేటీ రకం పనస పండు ( జాక్ ఫ్రూట్ ) ను సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి కి బహుకరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వజ్రశ్రీ, ఇరిగేషన్ ఎస్ఈ యు. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి రాజకుమారి